Registered No. HSE/49. [Price : Rs.2.00 Paise

RIGHT TO INFORMATION

# ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 59] AMARAVATI, MONDAY, 16th DECEMBER, 2019.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 16th December, 2019.

## L. A. BILL No. 59 of 2019.

A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH CO-OPERATIVE SOCIETIES ACT, 1964.

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventieth year of the Republic of India, as follows:-

**1.** (1) This Act may be called the Andhra Pradesh Co-operative Societies (Second Amendment) Act, 2019. Short title, extent and Commencement.

(2) It shall come into force on such date as the Government may, by notification, appoint.

**2.** In the Andhra Pradesh Co-operative Societies Act, 1964, in Section 21-A, in sub section (1), in clause (e), the words, "a deaf-mute or a leper" shall be omitted. Amendment of Section 21A. Act No. 7 of 1964.

## STATEMENT OF OBJECTS AND REASONS

Section 21A (1) (e) of the Andhra Pradesh Cooperative Societies Act, 1964(Act No.7 of 1964) provides that, a person shall not be eligible for being chosen as, and for being, a member of the committee, if he is of unsound mind and stands so declared by competent Court, a deaf-mute or a leper.

The Supreme Court of India in its order dated 05.07.2018 in WP (C) No. 1151/2017 directed the Union of India to appraise about the steps taken with regard to the repeal of the provisions where Leprosy has been treated as a stigmatic disability and compliance report to be filed by Union of India as well as the States.

The directions of the Supreme Court have to be complied with by deleting, the words "or a leper" from the Section 21-A (1) (e) of APCS Act, 1964, by way of amendment to the existing provisions of the APCS Act, 1964.

In case of deaf-mute persons, there are various methods of communication available to them and such inability will not be a barrier to hold a post in the board of a Cooperative Society.

As per the Rights of Persons with Disabilities Act, 2016 (Central Act No.49 of 2016) no person with disability shall be discriminated on the ground of disability, unless it is shown that the impugned act or omission is a proportionate means of achieving a legitimate aim.

In the year 2016, the Government of Odisha amended the Odisha Gram Panchayats Act, 1964 enabling the deaf-mute and persons affected with leprosy to become Sarpanch and contribute to the development process at grass root level. Similarly, the Tamilnadu Panchayats Act, 1994 is enabling the deaf-mute persons to contest in local body elections. Since the Cooperative societies are also included under part IX-B of the Constitution of India, after Panchayats and Municipalities under part IX & IX-A, therefore, discriminating deaf-mute persons from holding office in the governing body of the Cooperative Societies may not be appropriate.

Therefore, the Government have decided to amend to the Andhra Pradesh Co-Operative Societies Act, 1964, suitably.

The main objectives of the Bill are as follows,-

1. To eliminate discrimination against the persons who is a deaf-mute and affected with the disease of Leprosy from holding office in the governing body of the Cooperative Societies.

2. To ensure that the directions of the Supreme Court in W.P.(c) No. 1151/2017 dated 05.07.2018 are complied with.

This Bill seeks to give effect to the above objectives.

**KURASALA KANNABABU**

MINISTER FOR AGRICULTURE & COOPERATION

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clause 1(2) of the Bill authorizes the Government to issue notification in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act.

As such the notification issued, which is intended to cover matters mostly of procedural in nature is to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provision of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**KURASALA KANNABABU**

MINISTER FOR AGRICULTURE & COOPERATION

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Cooperative Societies (Second Amendment) Bill 2019, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**KURASALA KANNABABU**
MINISTER FOR AGRICULTURE & COOPERATION

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature (I/c.)

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో

## 2019, డిసెంబర్ 16వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2019లోని 59వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టము, 1964ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజా రాజ్యపు డెబ్బైయవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల (రెండవ సవరణ) చట్టము, 2019 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది, ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి రావలెను.

2. ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టము, 1964 యొక్క 21ఏ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1)లోని ఖండము (ఇ)లో గల "చెవిటి-మూగ లేదా కుష్ఠరోగి" అను పదములను వదిలివేయవలెను. 21ఏ పరిచ్ఛేదమునకు సవరణ. 1964లోని 7వ చట్టము.

## ఉద్దేశాలు - కారణాలు

ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టము, 1964 (1964లోని 7వ చట్టము) యొక్క 21ఏ(1)(ఇ) పరిచ్ఛేదము, ఒక వ్యక్తి మతిస్థిమితం లేనివాడని, సమర్థ న్యాయస్థానముచే చెవిటి-మూగ లేదా కుష్ఠురోగి అని రూఢి ప్రకటన చేయబడినపుడు, కమిటీ యొక్క సభ్యుడుగా ఎంపిక చేయబడుటకు మరియు అట్లు ఉండుటకు అర్హుడు కాదని నిబంధిస్తున్నది.

భారత సర్వోన్నత న్యాయస్థానము, కుష్ఠురోగము మచ్చువేయబడిన అశక్తతగా పరిగణించేందుకైన నిబంధనల రద్దు విషయములో కేంద్ర ప్రభుత్వము మరియు రాష్ట్రములు దాఖలు చేసిన నివేదిక పాటింపు విషయములోను తీసుకొనిన చర్యలను మదింపు చేయవలసినదని 05-07-2018 తేదీగల డబ్ల్యుపి (సి) నెం.1151/2017లో భారత ప్రభుత్వమును ఆదేశించింది.

ఎపిసిఎస్ చట్టము, 1964 యొక్క ప్రస్తుతమున్న నిబంధనలను సవరించడము ద్వారా ఎపిసిఎస్ చట్టము, 1964 యొక్క 21-ఏ (1) (ఇ) పరిచ్ఛేదము నుండి "లేదా కుష్ఠురోగి" అను పదములను తొలగించడం ద్వారా సర్వోన్నత న్యాయస్థానపు ఆదేశములను పాటించవలసి ఉంటుంది.

చెవిటి-మూగవారి విషయములో వివిధ పద్ధతుల ద్వారా సమాచారమును తెలియజేయుటకు వీలు ఉన్నది. అందుచేత సహకార సంఘముల బోర్డులోని పదవిని కలిగివుండేందుకు అట్టి అశక్తత అడ్డు కాబోదు.

అశక్తతలతో కూడిన వ్యక్తుల హక్కుల చట్టము, 2016ను (2016లోని 49వ కేంద్ర చట్టమును) అనుసరించి, ఆక్షేపించబడిన చర్యలేదా తొలగింపు శాసనసమ్మతమైన లక్ష్యమును సాధించేందుకు దామాషా సాధనముగా చూపబడినసే తప్ప, అశక్తత ఆధారముగా, ఏ వ్యక్తియు పక్షపాత ధోరణితో నిరాకరించబడరాదు.

2016వ సంవత్సరములో, ఒడిషా ప్రభుత్వము, ఒడిషా గ్రామ పంచాయతీల చట్టము, 1964ను సవరించడము ద్వారా చెవిటి-మూగవారు మరియు కుష్ఠు రోగము వచ్చిన వ్యక్తులు సర్పంచ్‌గా ఉండుటకు వీలు కలిగించి, అట్టడుగుస్థాయి నుండి అభివృద్ధి ప్రక్రియలో వారు తమవంతు పాత్రని పోషిస్తూ తోడ్పడుతున్నారు. అదేమాదిరిగా తమిళనాడు పంచాయతీల చట్టము, 1994 స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీచేయడానికి చెవిటి-మూగ వ్యక్తులకు వీలు కల్పించింది. భాగములు IX మరియు IX-ఏల క్రింద పంచాయతీలు మరియు పురపాలికలు చేర్చబడిన తరువాత, భారత సంవిధానములోని భాగము-IX బీ క్రింద సహకార సంఘములను కూడా చేర్చడం జరిగినందున, చెవిటి-మూగ వ్యక్తులు పరిపాలనలో సహకార సంఘములలోని పదవులను కలిగి ఉండే విషయములో విచక్షణ చూపుట సముచితముగాదు.

అందుచేత, ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టము, 1964ను తగురీతిగా సవరించాలని నిర్ణయించింది.

బిల్లు యొక్క ముఖ్యాంశములు ఈ క్రింది విధంగా ఉన్నాయి:-

1. సహకార సంఘముల పరిపాలన సంస్థలోని పదవిని కలిగివుండడానికి చెవిటి-మూగ వ్యక్తులు మరియు కుష్ఠు వ్యాధి సోకినవారి విషయములో విచక్షణను తొలగించుట.
2. 05-07-2018 తేదీగల డబ్ల్యుపి(సి) నెం.1151/2017లోని సర్వోన్నత న్యాయస్థానపు ఆదేశములు పాటించబడునట్లు చూచుటకు తగు శ్రద్ధవహించుట.

ఈ బిల్లు, పై లక్ష్యములను అమలు జరుపుటకు ఉద్దేశిస్తున్నవి.

కురసాల కన్నబాబు
వ్యవసాయ మరియు సహకార శాఖమంత్రి

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండము 1(2) అందులో నిర్దిష్టపరచబడిన విషయములకు సంబంధించి అధిసూచన జారీ చేయుటకు మరియు సాధారణంగా చట్టము యొక్క ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమిచ్చుచున్నది.

ఆ విధముగా జారీ చేయబడిన అధిసూచన చాలావరకు ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినవి. అవి రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచబడి, అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకు లోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినవి.

కురసాల కన్నబాబు
వ్యవసాయ మరియు సహకార శాఖమంత్రి

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.

ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల (రెండవ సవరణ) బిల్లు, 2019ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

కురసాల కన్నబాబు
వ్యవసాయ మరియు సహకార శాఖమంత్రి

పి. బాలకృష్ణమాచార్యులు,
రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి (ఇన్‌చార్జి).

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.